# చౌటుప్పల్ లో ఘనంగా దసరా ఉత్సవాలు

**చౌటుప్పల్. అక్టోబర్ 02. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ, చౌటుప్పల మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు వివిధ అలంకారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం విజయదశమి రోజు శమీ పూజ, ఆయుధపూజ, వాహనాలకు పూజలు చేసుకున్నారు, ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగనాలు చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి దసరా ఉత్సవాలను చౌటుప్పల్ పట్టణ ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ పాల్గొని దుర్గామాత అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.సీఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలు ఆర్య సంఘం ఆధ్వర్యంలో జరపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ



కార్యక్రమానికి మున్సిపాలిటీ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. రావణాసురుని దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,



మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఒడుగు మల్లేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మొగుదాల రమేష్ గౌడ్, చౌటుప్పల్ ఎస్ఐలు యాదగిరి, అజయ్ భార్గవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మంచి కంటి భాస్కర్ గుప్త, సోమవారపు సత్తయ్య, దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ళ శ్రీనివాస్, నీలా రమేష్, నాంపల్లి రమేష్, సింగర్ కొండ,శీను, సముద్రాల శీను, పట్టణవాసులు, నాయకులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా ను సందర్శించిన ట్రాఫిక్ ఏసీపీ ఎం ప్రభాకర్ రెడ్డి






**-టోల్ ప్లాజా లోని అన్ని టోల్ లైన్స్ వాహనాలకు ప్రవేశం...**
**-వాహనదారులు ఫాస్టాగ్ లో తగినంత డబ్బులు ఉండేలా చూసుకోవాలి...**
**-హ్యాండ్ మిషన్ స్కానర్ లతో వాహనాల ఫాస్టాగ్ స్కానింగ్....**
**-వాహనదారులు క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలి....**
**-ట్రాఫిక్ ఏసీపీ ఎం ప్రభాకర్ రెడ్డి**
**-చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ ఎం విజయ మోహన్**

**చౌటుప్పల్. అక్టోబర్ 03. ప్రభాత సూర్య :** దసరా పండుగ నేపథ్యంలో సొంత గ్రామాలకు వెళ్ళిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టారు. దసరా పండుగ ఇంటి వద్ద కుటుంబ సభ్యులతో జరుపుకొని తమ ఉద్యోగరీత్యా తిరిగి హైదరాబాదుకు పయనమయ్యారు. సోమవారం నుండి ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పలు కార్యాలయాలు తెరచుకోనుండడంతో శుక్ర, శని, ఆదివారాలలో పలు ప్రాంతాల నుండి హైదరాబాద్ వైపు వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో శుక్రవారం ట్రాఫిక్ ఏసిపి ఎం ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ మోహన్ తో కలిసి చౌటుప్పల్ పరిధి పంతంగి టోల్ ప్లాజా ను సందర్శించారు. ట్రాఫిక్ ను అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే తమ సిబ్బందితో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ ఎం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... పంతంగి టోల్ ప్లాజా వద్దకు వచ్చిన వాహనాలను వచ్చినట్లే పంపిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి సుమారు 60 మంది సిబ్బంది, లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో కలిసి రోజు రెండు షిఫ్టులలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు హెల్మెట్లు, సీట్ బెల్టులు ధరించడం, వేగంగా వాహనాలు నడపకుండా ఉండడం, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండడం, చరవాణీలు చూస్తూ, మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండటం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.టోల్ ప్లాజా సిబ్బందిని కూడా పెంచినట్లు తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, పోలీసుల సహకారంతో వాహనాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారని తెలిపారు. రాత్రి సమయంలో ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా, నెమ్మదిగా వెళ్లాలని ట్రాఫిక్ ఏసీపీ ఎం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వాహనదారులకు ఇబ్బందిగా కలగకుండా వాహనాల ఫాస్టాగ్ మిషన్ స్కానర్లను కూడా తగినన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టోల్ ప్లాజా లోని అన్ని టోల్ లైన్స్ ను కూడా వాహనాల రాకపోకల రద్దీని బట్టి పూర్తిగా తెరవనున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పకుండా ఫాస్టాగ్ కార్డును రీఛార్జ్ చేసుకోవాలని కోరారు. దీనివలన టోల్ గెట్ ల వద్ద వాహన రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా మార్గం సుగమంగా ఉంటుందని తెలిపారు. వాహనదారులు రోడ్డుపై ఉన్న ఇతర వాహనదారులను అప్రమత్తంగా గమనిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన పలు సూచనలను ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండించండి

**సీఐటీయూ ఏఐటీయూసీ**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 3 :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఖండించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్ అన్నాడు.. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ( డబ్ల్యూ ఎఫ్ టి యు) 80వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు డబ్ల్యూ ఎఫ్ టి యు అంతర్జాతీయ సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా జరపాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం న్యూ బస్టాండ్ దగ్గర ప్లే కార్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది .ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ గత రెండు సంవత్సరాలుగా గాజా పై చేస్తున్న మారణ హోమాన్ని వెంటనే ఆపాలని, పాలస్తీనాను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.. ఈ యుద్ధంలో సుమారు 65 వేల మంది ప్రజలు చనిపోగా అందులో ఎక్కువ మంది పిల్లలు మహిళలు ఉండడం దారుణం అన్నారు.. ప్రపంచంలోని మెజారిటీ దేశాలు ఈ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న ఐక్యరాజ్యసమితిలో పాలస్తీ నాకు అనుకూలంగా ఓటేసినప్పటికీ అమెరికా అండతో ఇజ్రాయిల్ ఈ దారుణానికి ఒడి కట్టడం గర్హనీయమన్నారు.. ఇంత జరుగుతున్న మన దేశ ప్రధాని అమెరికాకు అనుకూలంగా మాట్లాడడం, ట్రంప్ ను ప్రశంసించడం సిగ్గుచేటు అన్నాడు. అమెరికా మన దేశంపై సుఖాలు మోపుతూ మన దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ దాన్ని వ్యతిరేకించకుండా




విమర్శించారు.. ఫార్మా ఉత్పత్తులపై 100 శాతం పన్నులు విధించడం వల్ల దేశంలోని ఫార్మా కంపెనీలు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వేలాది మంది కార్మికుల ఉపాధి పోతుందన్నారు.. ఫార్మా తో పాటు ఎలక్ట్రానిక్ మరియు ఇంజనీరింగ్ కంపెనీలపై కూడా అమెరికా సుంకాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తద్వారా లక్షలాదిమంది ఉపాధికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏకం కావలసిన తరుణం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం, మల్లేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, రహమాన్, కార్యదర్శి వెంకటరాజం, పట్టణ నాయకులు మహబూబ్ ఖాన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, రాజయ్య యాదగిరి, ప్రవీణ్, నాయకులు ప్రసన్న, నాగభూషణం, శ్రీనివాస్, మల్లేశం, శివ, బాలరాజ్, యాదగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రవికుమార్ యాదవ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు...

**మియాపూర్ ప్రభాత సూర్య :** విజయదశమి పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ బిజెపి నాయకులు డివిజన్ అద్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ గుండె గణేష్ ముదిరాజ్, బిజెపి నాయకులు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ను ఆయన నివాసం లో కలసి శుభాకాంక్షలు తెలిపారు.



## అంతంపేటలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు

**రావణాసురుని దహనం చేశారు**





**గట్టుప్పల్ ప్రభాతసూర్య 3** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. సోమరాజుగూడ సోమేశ్వర శివాలయం సమీపంలో రావణాసురుని విగ్రహాన్ని దహనం చేసి పండుగ వైభవాన్ని గ్రామ ప్రజలు ఆస్వాదించారు. ఈ సందర్భంగా కోలాటం, భజన, కీర్తనలు, బతుకమ్మ ఆటలతో గ్రామం సందడిగా మారింది. పట్నం నుండి పల్లెకు చేరుకున్న యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవానికి మరింత రంగు చేర్చారు. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువతీయువకులు అందరూ కలసి దసరా సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయం, భక్తి, ఉత్సాహం కలగలిపిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి ఘన నివాళులు



**చౌటుప్పల్. అక్టోబర్ 03. ప్రభాత సూర్య :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సూర్యాపేట మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఈనెల 1న రాత్రి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. శుక్రవారం వారి పార్థివ దేహాన్ని హైదరాబాదు నుండి చౌటుప్పల్ మీదుగా సూర్యాపేటకు తీసుకువెళ్తుండగా చౌటుప్పల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాటు పలువురు కాంగ్రెస్ నేతలు వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాం రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని, కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని అన్నారు. నివాళులర్పించిన వారిలో పాశం సంజయ్ బాబు, పెదగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సాంస్కృతికార్యక్రమాలు...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సాంస్కృతి కార్యక్రమాలలో శిల్పారామం మాదాపూర్ లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సిద్ధేంద్ర కూచిపూడి డాన్స్ ఇన్స్టిట్యూట్ గురువర్యులు శ్రీమతి సుధా స్రవంతి మరియు శ్రీమతి సాయి గౌరీ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతనో అలరించింది. అంబపరకు, శ్రీ విఘ్నరాజం భజేయం, రామ రామ, మహా గణపతిమ్, కృష్ణం కలయసఖి సుందరం, నటేశ కౌత్వం, శ్రీ చక్ర రాజా, అంబే అంబికే, ఓంకారం సృష్టి సారం, దశావతారాలు, కొలని దోపరికి, ఆపదుద్ధారక స్తోత్రం, భాగ్యదా లక్ష్మి వరమ్మ, శ్రీలలిత శివజ్యోతి, గణపతి నమో నమో దుర్గే, శివాష్టకం, మహిషాసురమర్దిని, జగమంతా, మంగళం అంశాలను లలిత, లికితేష్, నిత్య, ధన్విత, కీర్తన, విజ్ఞత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా దుర్గా దేవి శోభాయాత్ర



**మర్రిగూడ అక్టోబర్ 3 ప్రభాత సూర్య:** వట్టిపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గా అమ్మవారి ఆలయం లో ప్రతిష్టించిన అమ్మవారి వద్ద తోమ్మిది నవరాత్రులు పూజ చేసినటి వంటి లడ్డు కలశం చీరలు పైసల దండ వేలం వేయడం జరిగింది లడ్డువేలం పాట లో రీకార్డు స్థాయి లో జాల గణేష్ యాదవ్ 72016 రూపాయలకు కైవసం చేసుకున్నాడు అలాగే కలశం చెంబు మామిడి చిన్న ముత్యాలు గౌడ్ 51016 రూపాయలకు కైవసం చేసుకున్నాడు అమ్మవారి శోభయాత్ర ఆటపాటలతో కోలాటం భజనలతో ఊరేగింపు జరిగింది అమ్మవారి దీవెనలు గ్రామం పై ఉండి పాడిపంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి దీవెన లు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు బజనపరులు కళాకారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

